ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 03.06.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఐక్యరాజ్యసమితి వంటి బహుళపక్ష వేదికలతో సహా ప్రముఖ ప్రపంచ విషయాలలో మన దేశం అవలంభిస్తున్న వైఖరికి పరాగ్వే ఇస్తున్న మద్దతును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు.

2. అంతరిక్ష-విమానయాన రంగాలలో మన దేశం ప్రపంచ నేతగా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

3. అన్ని రకాల, ఉగ్రవాదాన్ని భారతదేశం ఎంతమాత్రం సహించడం లేదన్న సందేశాన్ని అఖిలపక్ష ప్రతినిధి బృందాలు ఆయా దేశాలలో తెలియజేస్తున్నాయి.

4. ఐపీఎల్ 2025లో ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మో దీ స్టేడియంలో జరిగే ఫైనల్ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు ఆడతాయి.

**PRESIDENT - PARAGUAY PREZ**

ఐక్యరాజ్యసమితి వంటి బహుళపక్ష వేదికలతో సహా ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన విషయాలలో మన దేశం అవలంభిస్తున్న వైఖరికి పరాగ్వే దేశం నిరంతరం ఇస్తున్న మద్దతును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. రాష్ట్రపతి భవన్‌లో పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా పలాసియోస్ కు ద్రౌపది ముర్ము స్వాగతం పలుకుతూ భారత్, పరాగ్వే దేశాల మధ్య సంబంధాలు స్నేహపూర్వకంగా ఉన్నాయని అన్నారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి

తర్వాత ఉగ్రవాదాన్ని గట్టిగా ఖండించి సంఘీభావ తెలిపినందుకు పరాగ్వే ప్రభుత్వానికి రాష్ట్రపతి కృతజ్ఞతలు తెలిపారు.

**NSD**

**VAISHNAW-PARAGUAY PREZ**

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న న్యూఢిల్లీలో పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా పలాసియోస్‌ను కలు సుకున్నారు. వందే భారత్ రైళ్లను దిగుమతి చేసుకోవడా నికి పలాసియోస్ ఆసక్తి వ్యక్తం చేశారని ఈ సందర్భంగా వైష్ణవ్ తెలిపారు . అట్లాంటిక్ , పసిఫిక్ మహాసముద్రాలను అనుసంధానించే సెంట్రల్ బై-ఓషియానిక్ రైల్వే కారిడార్ ప్రాజెక్ట్ లో చేరాలని అధ్యక్షుడు పలాసియోస్ భారతదేశాన్ని కూడా ఆహ్వానించారని సామాజిక మాధ్యమం పోస్ట్‌లో వైష్ణవ్ తెలిపారు.

**NSD**

**PM - IATA**

అంతరిక్ష-విమానయాన రంగాలలో మన దేశం ప్రపంచ నేతగా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. నిన్న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన అంతర్జాతీయ విమాన రవాణా సంఘం , IATA 81వ వార్షిక సర్వసభ్య సమావేశం లో నరేంద్రమోదీ ప్రసంగిస్తూ, గత దశాబ్దంలో పౌర విమానయాన రంగం చారిత్రాత్మక పురోగతిని సాధించిందని అన్నారు.

**S/B- PM-AVIATION**

ఉడాన్ పథకం విజయం మన దేశ పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణ అధ్యాయమని, ఇప్పుడు భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా మారిందని నరేంద్రమోదీ తెలిపారు. ఈ సందర్భంగా పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు మాట్లాడుతూ ... దేశంలో రాబోయే ఐదు సంవత్సరాలలో మరో 50 విమానాశ్రయాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆదివారం

ప్రారంభమైన అంతర్జాతీయ విమాన రవాణా సంఘం కార్యక్రమం ఈరోజు ముగుస్తుంది.

**NSD**

**EVE. ALL PARTY DELEGATION**

ఆపరేషన్ సిందూర్ కింద మన దేశం చేస్తున్న నిరంతర ప్రయత్నాలలో భాగంగా, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సూత్రప్రాయమైన , దృఢమైన వైఖరి అవలంభిస్తున్న వివరాలను తెలియజెప్పేందుకు పార్లమెంటు సభ్యులతో కూడిన ఏడు అఖిలపక్ష ప్రతినిధి బృందాలు వివిధ దేశాలలో పర్యటిస్తున్నాయి. అన్ని రకాల, ఉగ్రవాదాన్ని మన దేశం ఎంతమాత్రం సహించడం లేదన్న బలమైన సందేశాన్ని ఈ ప్రతినిధులు ఆయా దేశాలలో తెలియజేస్తున్నారు. కాగా, NCP-SCP ఎంపీ సుప్రియా సులే నేతృత్వంలోని అఖిలపక్ష ప్రతినిధి బృందం నిన్న ఈజిప్టులోని కైరోలో ఈజిప్టు ప్రతినిధుల సభ సభ్యులతో చర్చలు జరిపింది. విదేశాంగ కమిటీ చైర్మన్, ఈజిప్టు ఎంపీ కరీం దార్విష్‌ను ప్రతినిధి బృందం కలుసుకుంది. డిఎంకె ఎంపీ కనిమొళి నేతృత్వంలోని ప్రతినిధి బృందం పలాసియో డి వియానాలో విదేశాంగ మంత్రి జోస్ మాన్యుయెల్ అల్బారెస్ ను, ఇతరులను కలుసుకుంది.

**SB-బైజయంత్ పాండా**

కాగా, JD(U) ఎంపీ సంజయ్ కుమార్ ఝా నేతృత్వంలోని మరో అఖిల పక్ష ప్రతినిధి బృందం మలేషియాలోని ప్రముఖ మేథో మధన సంస్థలు, విద్యావేత్తలతో చర్చలు జరిపింది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి గురించి ప్రతినిధి బృందం వారికి వివరించింది . BJP MP రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలోని అఖిల పక్ష ప్రతినిధి బృందం యునైటెడ్ కింగ్‌డమ్‌లో హార్న్స్, ఫ్రియర్న్ బార్నెట్ పార్లమెంటు సభ్యురాలు కేథరీన్ వెస్ట్ ను కలు సుకుంది. ఉగ్రవాదాన్ని స్వయంగా ఎదుర్కోవాలనే మన దేశ సంకల్పాన్ని ప్రతినిధి బృందం పునరుద్ఘాటించింది.

**NSD**

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు  మరిన్ని .updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్"handle @ air news_hyd ను ఫాలో అవండి .AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**KUMARASWAMY-EV SCHEME**

దేశంలో ఎలక్ట్రిక్ ప్యాసింజర్ కార్ల తయారీని ప్రోత్సహించే పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం  రూపొందించిందని కేంద్ర  భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి. కుమారస్వామి తెలిపారు.  నిన్న కొత్త  ఢిల్లీలో మంత్రి  విలేకరులతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ కార్ల కంపెనీలను ఆకర్షించడానికి - భారత్ 35 వేల డాలర్ల విలువైన ఎలక్ట్రిక్ కార్లపై - 15 శాతం తక్కువ గా దిగుమతి పన్నును విధిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ  కంపెనీలు అంగీకరిస్తేనే ఈ ప్రయోజనం లభిస్తుందని అన్నారు. ఇప్పటివరకు మెర్సిడెస్-బెంజ్, కియా, హ్యుందాయ్, స్కోడా ఈ పథకంపై ఆసక్తి చూపాయని కూడా కుమారస్వామి అన్నారు.

**NSD**

**IMD**

ఈరోజు అస్సాం , మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలోని కొన్ని ప్రదేశాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. అలాగే అరుణాచల్ ప్రదేశ్, తూర్పు రాజస్థాన్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, కేరళ, మహే, కొంకణ్, గోవా, పంజాబ్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని  చోట్ల కూడా ఈరోజు  భారీ వర్షాలు  సంభవిస్తాయని IMD సూచించింది. జమ్మూ-కాశ్మీర్ , లడఖ్, గిల్గిట్-బాల్టిస్తాన్-ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీలలో ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులతో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షపాతం ఉంటుందని తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఒడిశా , పశ్చిమ బెంగాల్ , కోస్తాంధ్ర, యానాం, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లలో వేడి , తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ

సూచించింది.

**NSD**

**AP GOVT – ISRO**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా సేవే లక్ష్యంగా రియల్ టైమ్ పౌర కేంద్రీకృత పాలన అందించేందుకు అంతరిక్ష సాంకేతికతను ఉపయోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (RTGS), ISRO సతీష్ ధావన్ స్పేస్ సెంటర్లు 5 సంవత్సరాల ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ ఒప్పందంపై సంతకాలు SHAR డైరెక్టర్ A రాజరాజన్, RTGS CEO ప్రఖర్ జైన్ సమక్షంలో అమరావతిలో జరిగాయి. ఈ సహకారం వ్యవసాయం , వాతావరణం, విపత్తు నిర్వహణ, పట్టణ ప్రణాళిక వంటి 42 పైగా రంగాలలో కొనసాగుతుంది.

**NSD**

**IPL FINAL**

ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ఫైనల్ ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరుగుతుంది. టైటిల్ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు, పంజాబ్ కింగ్స్ జట్టు ఫైనల్ లో ఆడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. చండీగఢ్‌లో జరిగిన క్వాలిఫయర్ 1లో రజత్ పాటిదార్ నేతృత్వంలోని ఆర్‌సీబీ ఎనిమిది వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్ జట్టును ఓడించి ఫైనల్స్ కు చేరుకుంది.

**NSD**

**PM- INDIAN WRESTLER**

ఉలాన్‌బాతర్ ఓపెన్ 2025లో జరిగిన 3వ ర్యాంకింగ్ సిరీస్‌లో భారత రెజ్లర్లు అద్భుతంగా రాణించి, 6 స్వర్ణాల తో సహా 21 పతకాలను సాధించినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందించారు. క్రీడల్లో మన దేశ విజయాలు కొనసాగుతున్నాయని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ క్రీడా ప్రదర్శన అనేక మంది రాబోయే అథ్లెట్లకు

స్ఫూర్తినిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

**NSD**

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలు జాతీయ వార్తలు వింటారు.

**SHUKLA MP-I 03.06.2025**

**PRESIDENT - PARAGUAY PREZ**

President Droupadi Murmu has appreciated Paraguay for its continued support of India's position on matters of global importance, including at multilateral forums such as the United Nations. Welcoming President of Santiago Peña Palacios of Paraguay at Rashtrapati Bhavan, President Murmu said that relations between India and Paraguay have been cordial and friendly. She thanked the Government of Paraguay for its firm condemnation of terror and its message of solidarity following the heinous terrorist attack in Pahalgam. She added that the two countries believe in the same principles and values democracy, human rights, rule of law, freedom of expression, peace, respect for sovereignty and territorial integrity. During the meeting, the two leaders agreed that there is immense potential to further deepen the ties. They expressed confidence that this visit will help strengthen the relations and open new areas for engagements. President Murmu said that as part of the Global South, India and Paraguay face similar developmental challenges. She noted that our approach to overcoming these challenges is also very similar that is to invest in education, employment, and capacity building, thereby empowering them economically

**CB/RAHISUDDIEN/ANAND/0340**

**SANJIO EP-I 02.06.2025**

**VAISHNAW-PARAGUAY PREZ**

Union Minister for Railways Ashwini Vaishnaw today met Paraguay President Santiago Peña Palacios in New Delhi. In a social media post, Mr Vaishnaw said that Mr Palacios has expressed keen interest in importing Vande Bharat trains. The Minister added that President Palacios also invited India to join the Central Bi-Oceanic Railway Corridor project which is

connecting the Atlantic and Pacific oceans.

**<<<>>> SAKLEN/2025**

**PM-IATA**

Prime Minister Narendra Modi has highlighted that India is emerging as a global leader in space-aviation convergence. Addressing the International Air Transport Association, IATA's 81st Annual General Meeting and plenary Session of World Air Transport Summit at Bharat Mandapam in New Delhi yesterday, the Prime Minister remarked that civil aviation sector has witnessed historic advancements over the past decade, which are well recognized.

**[ S/B- PM-AVIATION - 26 SECS]**

Mr Modi said that the success of the UDAN scheme is a golden chapter in Indian civil aviation, and now India has become the world's third-largest domestic aviation market. Speaking on the occasion, Civil Aviation Minister K Ram Mohan Naidu said that the government is committed to develop 50 more airports in the next five years in the country. The International Air Transport Association event, which commenced on Sunday, will culminate today.

**SANJIO DP-I 02.06.2025**

**EVE. ALL PARTY DELEGATION**

As part of India's continued efforts under Operation Sindoor and in line with India's principled and resolute stance against terrorism, seven all-party delegation comprising Members of Parliament are in different countries with their outreach programme. The delegations are conveying India's strong message of zero tolerance towards terrorism in all its forms and manifestations. The all party delegation led by NCP-SCP MP Supriya Sule today held discussions with the members of the Egyptian House of Representatives in Cairo, Egypt. The delegation met the Chairman of Foreign Affairs Committee, and Egyptian MP Karim Darwish. DMK MP Kanimozhi led delegation met with Minister of Foreign Affairs, José Manuel Albares and European Union and Cooperation of Spain at Palacio de Viana.

All-party delegation led by BJP MP Baijayant Panda is on their visit to Algeria today. Talking to the media, Mr. Panda said that as with other countries, the meetings in Algeria were outstanding, fruitful, and very

cooperative. He said that Algeria has also suffered Pakistani terrorism, that is why, they completely understand India's stand against the terrorism. Mr. Panda said that they have also taken very strong steps in their recent history to quell terrorism.

**SB-BAIJAYANT PANDA**

Another all party delegation led by JD(U) MP Sanjay Kumar Jha held an engaging discussion with leading Malaysian think tanks and academia. The delegation briefed them on the heinous terrorist attack in Pahalgam and outlined the ongoing Operation Sindoor. The Delegation also elaborated on India's zero-tolerance policy towards terrorism, and emphasised that India will no longer make a distinction between terrorists and the States that support them.

BJP leader and MP Ravi Shankar Prasad led all-Party Delegation met Member of Parliament for Hornsey and Friern Barnet, Catherine West in the United Kingdom. The delegation reiterated India's resolve to combat terrorism on its own. They also emphasised that terror remains a threat to all nations, and therefore the world needs to eradicate this scourge in the interests of all humanity.

**<><>RAHISUDDIEN/1955**

**SHUKLA MP-I 03.06.2025**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, and Tripura today. According to the IMD, heavy rainfall is expected at isolated places over Arunachal Pradesh, East Rajasthan, Haryana, Chandigarh, Delhi, Kerala, Mahe, Konkan, Goa, Punjab, and Uttarakhand today. Met department has predicted light to moderate rainfall at some places accompanied by thunderstorms, lightning, and gusty winds over Jammu-Kashmir, Ladakh, Gilgit-Baltistan-Muzaffarabad, Himachal Pradesh, Uttarakhand, Punjab, Haryana, Chandigarh, and Delhi today. The weatherman has forecast hot and humid weather conditions over Odisha, Gangetic West Bengal, Coastal Andhra Pradesh, Yanam, Tamil Nadu, Puducherry, and Karaikal during the next two days.

**CB/SAKLEN/0456**

**SHUKLA MP-I 03.06.2025**

**AP GOVT - ISRO**

Andhra Pradesh government's Real Time Governance Society (RTGS) and ISRO's Satish Dhawan Space Centre (SHAR) have signed a 5-year MoU to leverage space tech for real time citizen centric governance in Andhra Pradesh. This MoU was signed in the presence of SHAR Director A Rajarajan and RTGS CEO Prakhar Jain at Amaravati. This collaboration will enhance the AWARE platform developed by RTGS with satellite imagery and scientific inputs across 42+ applications spanning agriculture, weather, disaster management, urban planning among others. The AWARE platform integrates data from satellites, drones, IoT, sensors, mobile feeds, and CCTV to deliver real-time alerts and advisories to citizens and the government via SMS, WhatsApp, and media and social media.

**CB/Sri Sai Vempati/Vijayawada/MAIL/0348**

**SHUKLA MP-II 03.06.2025**

**REV. IPL FINAL**

Indian Premier League (IPL) 2025 is all set to get its new winner today as Royal Challengers Bengaluru and Punjab Kings will clash for the title at Narendra Modi Stadium in Ahmedabad. **The match will begin at 7:30 PM.** In a battle of titans, the Rajat Patidar-led RCB will hold an advantage over their opponents as they thrashed them by eight wickets in Qualifier one in Chandigarh to seal the direct entry to the final. However, Punjab had their way of bouncing back from the setback against Mumbai Indians in Qualifier two, courtesy of Shreyas Iyer's blistering 87 not out to keep their dream of winning a maiden title alive.

**CB/IANS/DIWAKER/0436**

**SANJIO EP-I 02-06-2025**

**PM- INDIAN WRESTLER**

Prime Minister Narendra Modi has congratulated Indian wrestlers for their phenomenal performance at the 3rd Ranking Series in the Ulaanbaatar Open 2025, bringing home 21 medals including 6 Golds. In a social media post, Mr. Modi said that India's accomplishments in sports continue. He added that India's Nari Shakti has given their best ever performance at the Ranking Series, making this feat even more memorable. The Prime Minister said that this sporting performance will inspire several upcoming athletes.

**<><>RAHISUDDIEN/2030**